# ప్రస్థానం

— ఇచ్ఛాపురపు రామచంద్రం




కలకత్తా-మ(్రదాసు మెయిల్ లైను మీద ఉందన్న మాటే కాని పేరు గొప్ప ఊరు దిబ్బ లాటి రైలు స్టేషన్ అదీను. కాకపోతే ిమవరం వేపు వెళ్ళే వారూ భీమవరం ంచి వొచ్చే (్రయాణీకులు అక్కడరైలు మారవలసి వుంటుంది. ఏ రైలయినా ఆగి నప్పుడేం చైతన్యముంటుందో అంతే. మిగిలిన వేళల్లో ఆ స్టేషను బద్ధకంగా ని(్రదపోతున్న ట్లుంటుంది. కాఫీ, టీతో సిగరెట్లు దొర కడం మాట అటుంచి ప్లాట్ ఫారాల మీద మనుషులే కనిపించరు. ప్లాట్ ఫారం చివరల ఉండే చెట్లు కూడా నిర్లిప్తంగా ని(్రదపోతున్న ట్లుంటాయి స్టేషన్‌లో రైలాగని సమయాల్లో.

## ఆ సాయం(్రతం

ప్లాట్ ఫారం మీద - దూరంగా... చిట్ట చివరి బెంచీ మీద - నిండా మూడు పదులేనా ఉండని ఓ యువకుడు. అతని పక్కన మరీ చిన్నదీ అట్టే పెద్దదీ కాని సూట్ కేస్. తను మామూలుగానూ స్థిమితంగానూ లేడు. అసహనంగానూ కంగారు పడుతున్నట్లునూ వున్నాడు. తానెవరికంటా పడి కూడదన్నట్టు తనలోకి తామా... సూట్ కేస్ వారకి ముడుచుకు పోతూ కూర్చున్నాడు. దాక్కుం దుకు (్రయత్నిస్తున్న దొంగలా అనిపిస్తున్నాడు. అక్కడి నుంచి ఎంత తొందరగా తప్పించుకు పోగలనా అని తెగ తొందరపడిపోతున్నాడని అతని ముఖ కవళికలే చెబుతున్నాయి. పంజరంలో బంది ఐన రామచిలక ఆ బంది ఖానాలోంచి స్వేచ్ఛ కోసమూ విముక్తి కోసమూ ఆరాట పడేటట్టు తను ఆ(్రతుత పడిపోతున్నాడు. ఆ పరిసరాల నుంచి దూరంగా... అతి దూరంగా... స్వేచ్ఛా (్రపంచం లోకి తప్పించుకుపోదామని. ఎప్పుడో రావలసి వుండీ ఎంతకూ రాని రైలు కోసం నిరీక్షిస్తూ... తిట్టు కుంటూ... సిగరెట్ మీద సిగరెట్ కాల్చేస్తున్నాడు గొలుసు కట్టుగా.

అక్కడి నుంచి పారిపోవాలి... అతి త్వరగా అతి



సుందరి సుబ్బారావు నూతన దంపతులు. ఓ తెలుగు సిన్మాకెళ్ళి కబుర్లలో పడ్డారు. చుట్టూ వున్న వాళ్ళను మరచిపోయి కబుర్లాడు కున్నారు. ఓ గంట గడిచాక కాసేపయినా సిన్మా చూద్దామనిపించి వెనుకగా కూర్చున్నాయన్ను అడిగాడు సుబ్బారావు "ఏం జరిగిందండీ" అని.

"అదే! మీరు అలకపాన్పు మీద టి.వి. కావాలన్నారు. మీ మామగారు ఇవ్వనన్నారు. మీరు అరిచారు. జుట్టు పీక్కున్నారు. ఎగిరి కింద పడ్డారు. మీ కాలు విరిగింది అని ఆగి "తరువాత సినిమా గొడవలోపడి మీ మాటలు సరిగా వినబడలేదు" అన్నాడు ఆ వెనకాల కూర్చున్నాయన.

— జి. పనిసిరెడ్డి

దూరంగా. అది అతని ధ్యేయం యీ క్షణాల్లో అలాగని-

అతను దొంగ కాదు. స్మగ్లరసలే కాదు. హంత కుడంతకంటే కాదు. కాని వాళ్లందరి కంటే ఎక్కువ ఆరాట పడిపోతున్నాడు తప్పించుకుం దుకు.

ప్రేమ నేరం కాకపోతే అతను నేరం చేయనట్లే.

అతనొక చిత్ర కారుడు. పేరు రేఖ! ఆ పేరు నిజానికి తనది కాదు. అతని కుంచెది.

అతనికి అమ్మా నాన్నా ఏం పేరు పెట్టారో కాని - అతను తన కుంచెకు పెట్టుకున్న పేరుతోనే అలవాటు పడిపోయాడు, ప్రసిద్ధుడు అయ్యాడు.

ప్రేమ నేరమై - శిక్ష నుంచి తప్పించుకు పారిపోయేందుకు తహతహ లాడుతున్న అతని వెనుక కొంచెం చిత్రమయిన కథే ఉంది.

తనికి నాన్నెవరో అతనికే కాదు, వాళ్ళమ్మకీ తెలీదు ఖచ్చితంగా. అలాంటి యింట పుట్టాడు. అతనికి పన్నెండేళ్ళు రాబోయే సరికి ఆ అమ్మ కూడా జ్ఞాపకాలలోనే మిగలవలసి వొచ్చింది. అతన్ని అన్నివిధాలా వొంటరి వాడిని చేసి చనిపోయిందామె. అన్నం పెట్టే అమ్మ లేకపోయినా ఆకలి తప్పదు కదా? ఒంటరికయినా బతుకు తప్పదు కదా? అందుచేత ఆ చిన్న వయసులోనే తన పొట్ట తాను నింపుకుందుకూ తన బతుకు తాను బతకడానికీ బరిలోకి దిగవలసి వొచ్చింది. ఎలా బతకడం?

ఆ కుర్రవాడికి అ ఆలు రావు. కష్టపడి పని చెయ్యడమూ తెలియదు. ఇన్నాళ్ళూ తల్లి చాటు బిడ్డ. ఏం తెలుసుకోకపోయినా బాధ లేకపోయేది. ఇప్పుడు అమ్మ లేదు మరి. రోడ్లు పట్టుకు తిరగ సాగాడు. ఇల్లనేదెలాగూ లేనే లేదు. అమ్మతోనే పోయిందా ఆస్కారమూ. తిరిగి తిరిగి అలసిపోయి నీరసంగా రోడ్డు వార కూలబడిపోయాడు. అప్పుడు కంట పడిందొక మసి బొగ్గు. రోడ్డు నున్నగా బాగుంది - గమ్మలాగ ఆ మసి బొగ్గుని అందుకు న్నాడు. ఆకలి మరిచిపోయేందుకు అతనికి తెలిసిన ఒక ఉపాయం బొమ్మ గీయడం వీళ్ళమ్మ ఉన్నప్పు డేనా ప్రతి రోజూ తిండి ఉండేదని కాదు. ఆకలిని వాడడిగితే అమ్మ కథలు చెప్పేది ఆకలి మరపిం చేందుకు. లేదా మసి బొగ్గిచ్చి నేల మీద బొమ్మ వెయ్యమనేది. ఇంట్లో గోడలకి మాసిపోయిన క్యాలెండర్లుండేవి. నీటిలో రంగు వెలసిన రాముడూ, కృష్ణుడూ ఆడా... మగా బొమ్మలుండేవి, ఇంకా పీడు సినిమా పోస్టర్లు దొరికితే గోడల మీంచి చింపు కొచ్చి తడిక కంటించే వాడే - వీటిలోనూ బొమ్మ లుండేవి. అవి చూస్తూ నేల మీద గీసేవాడు.అదే వాడికి తెలిసిన ఆట.

రాయగా రాయగా కరణం కావడం అసాధ్య మేమో కాని, గీయగా గీయగా ఓ మోస్తరు గీతా కారుడు సులభంగానే కావొచ్చు. అలాగే వీడు వ ర్ధమాన చిత్రకారుడౌతున్నాడని వాడికే తెలి యదు. ఆకలిని మరచిపోయేందు కందుబాటులో ఉన్న మసి బొగ్గు నందుకుని అప్రయత్నంగానే రోడ్డు మీద బొమ్మ గీసి - అప్పటికి పూర్తిగా శక్తి నశించి, బొమ్మ పక్కనే కళ్ళు తిరిగి పడు(కు)ండి పోయాడు వాడు. ఎవరో చల్లని తల్లి వీడి ముఖం మీద చన్నీళ్ళు జల్లి ఆ నీళ్ళే నోట్లో రెండు గుక్కలు పోసి పోయేసరికి వీటికి తెలివొచ్చింది. ఓపిక తెచ్చుకొని లేచి కూర్చొని చూసే సరికి -

వాడి ముందు - రోడ్డు మీద - దేముడి బొమ్మ! దాని మీద డబ్బులు! పది పైసల నాణాలూ, ఐదు పైసల నాణాలూ... ఒకటో రెండో పావలా కాసులూ. వెరశి నాలుగయిదు రూపాయిలు వాడికి... ఆకలి కొక పరిష్కారం లభించింది. బతకడానికొక తోవ కనిపించింది. వొచ్చి రాని విద్య వెన్ను తట్టి ధైర్యం చెప్పింది. వాడి కాళ్ల మీద వాడిని నిలబెట్టింది. బతుకు కిటుకుని బోధపరిచినట్లే చేసింది. అంతే బతుకు కొంచెం అర్థమవడమేమిటి, ఆ ఆసరాతోవాడు చకచక అల్లుకుపోసాగాడిక. అక్షరాలు రాకపోయినా ఆలోచనకీ మెదడుకీ లోటు లేదు వాడికి. దేని నయినా చక చక గ్రహించే చురుకు దనానికి కొదవ లేదు వాడిలో. కొంచెం రోజుల్లోనేవాడు తన పద్ధతుల నభివృద్ధి చేసుకో సాగాడు.

మసి బొగ్గుకి తోడు - సుద్ద ముక్కలు... రంగులు... కూడా సాగాయి.

ఆంధ్ర దేశంలో ప్రజలకుండే వెయ్యి విధాల వెర్రిల్లోనూ అతి ముఖ్యమైనవి రెండు. అవి - దేముడూ, సినిమా. దేముడి పాటలూ సినిమా పాటలూ ఎలా పాడినా నాలుగు పైసలు రాలక పోవు. అలాగే రోడ్డు మీద దేముడి బొమ్మతో సినిమా వాళ్ల బొమ్మలూ ఎలా గీసినా ఆ మాత్రం డబ్బులు పడక పోవు. కీలెరిగి వాత పెట్టాలన్నట్టు ఎక్కడ ఎప్పుడు ఎలాటి బొమ్మలు గీయడం లాభసాటో బ్రతుకు బడిలో తేరికగానే తెలుసుకోగలిగాడు వాడు. దేముడి బొమ్మలతోనే ఒక చోట వెంక టేశ్వరుడు... మరో చోట ఏసుక్రీస్తు ఇంకో చోట రాముడు. కాలేజీల దగ్గరలో మెగాస్టార్ బొమ్మలూ తారల బొమ్మలూ చిన్న పిల్లల బడులకు దగ్గరలో ఐతే ఆంజనేయుడి బొమ్మ అలాగె.

స్వానుభవంతో నేర్చుకున్న లోక జ్ఞానంతో బాగానే సంపాదించ గలుగుతున్నా-

"రోడ్డు మీద బొమ్మలు వేసి వీటి చుట్టూ రాళ్ళు పెట్టి ట్రాఫిక్‌కు యిబ్బంది, న్యూసెన్సూ కలిగిస్తున్నావ్. రోడ్డు నీ బాబు గాడి సొమ్మా? పద స్టేషన్‌కి." అంటూ లాఠీతో వొక్కటిచ్చి బెది రిస్తూ... తన సంపాదనలో సగం పైగా వీర ముష్టి వాళ్లేసుకుపోయే పోలీస్ లాటి దుష్ట శక్తులను తనెంత కాలమో సహించలేకపోయాడు. అటువంటి దోపి డీకి అవమానాలకీ అతీతంగా ఎదగడమెలాగా అని ఆలోచనలో పడేవాడు. తరచుగా అంతే కాదు. కళ గురించి జీవితం గురించి కూడా కొత్త కొత్త విషయాలు అవగతం కాసాగాయి.

జీవితానికొక్కటే నిర్వచనం - ఇంకా ఎక్కువ సుఖ పడగలగడం.

జీవితమంటే మెట్ల మేడ ఎప్పటికప్పుడే పై మెట్టెక్కిపోడానికి ప్రయత్నించడం. ఇది సాధించా లంటే చేతిలో కేవలమూ కళ ఉంటేచాలదు. అక్ష రాల చదువూ ప్రపంచ జ్ఞానమూ కూడా ఉండాలి. విద్య లేని వాడు నిజంగా వింత పశువే యీ నాగరిక ప్రపంచంలో.

అతను చదువుకోడం ప్రారంభించాడు - ఒక వేపు చిత్రాలు గీస్తూనే.

అక్షర జ్ఞానంతో అతను మరింత ప్రయోజ కుడు కాసాగాడు. చిత్ర కళ మీద కూడా పుస్తకాలు చదువుతూ దానినభివృద్ధి పరచుకోడమే కాక కళను ఎలా ఉపయోగించుకోవచ్చునో కూడా ఆకళింపు చేసుకోసాగాడు. కళలను డబ్బుగా మార్చుకోవా లంటే నగరాలే ఎక్కువ అనుకూలమైనవని కూడా తెలుసుకున్నాడు.

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

పట్టభద్రుడయ్యే సరికి అతను పత్రికలలో బొమ్మలు వేసే వాడు. స్వతంత్రంగా చిత్ర ప్రదర్శనలు నిర్వహించడంలో వ్యాపారాత్మక చిత్రాలు గీయడంలోనూ కూడా మెలకువలు నేర్చుకుని గీతలతో సాము చేసుకోసాగాడు. అప్పటికి ఆంధ్రదేశ పత్రికా పాఠకులకు రేఖ అనే కుంచె పేరు బాగా పరిచయమయింది. రేఖ బొమ్మలకు పత్రికలలోనూ పాఠకులలోనూ ప్రత్యేక స్థానం లభిస్తోంది అప్పుడు.

చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశాడతను. విజయవాడలో ప్రదర్శనా అమ్మకాలు కూడా. లోపల గదిలో కూర్చున్న రేఖ దగ్గరకి కుర్రాడు వొచ్చాడు. "సార్! ఎవరో ఒకామె వర్షం చిత్రాన్ని వెయ్యి రూపాయిలకి కొంటానంటున్నారు. మిమ్మల్ని చూసి... మీతో మాట్లాడాలట." ఆశ్చర్యపోయాడు రేఖ. అతను బొమ్మకి రెండు మూడు వందల కంటె ఎక్కువ రాదనుకున్నాడు. అదీ కాక ఒకామె తనని చూడాలని... తనతో మాట్లాడాలని...

"నా పేరు విచిత్ర..." నవ్వుతూ నమస్కరించిందామె..." మీరు - మీ చిత్రాల కంటె చాలా అందంగా వున్నారే!" అందాశ్చర్యం పట్ట లేక పోయినట్టు

"మీరూను-" అన్నాడతను సిగ్గు పడుతూ. వాళ్ళిద్దరూ మెల్లగా మాటలలోకి దిగారు.

రెండేసి కాఫీలో... ఓ అరగంట గడిచేసరికి ఆమె అతనికి చాలా సన్నిహితంగా వొచ్చేసింది.

"చెప్పాముగా, నేనుచాలా ధనవంతురాలిని. ఐ లవ్ యూ. నా ప్రేమని... సుఖవంతమయిన జీవితన్ని అంగీకరించవలసిందిగా నా ప్రార్ధన. ఇదిగో నా విజిటింగ్ కార్డు నేను మీ కోసం ఎదురు చూస్తూంటాను." అంటూ వొదల లేక వొదల లేక వొదిలిందామె అతన్ని. ఆమె వెళ్ళాక మెదడు స్వాధీనంలోకి వొచ్చి పని చేయసాగింది. ఆలోచించ సాగాడు. విచిత్ర చాలా ఐశ్వర్యవంతురాలు. తనంటేనూ తన బొమ్మలంటేనూ ప్రేమ. తన వద్దకు వొచ్చెయ్యమంది. వెళ్ళిపోతే ఏం? ప్రేమ కోసం... ఆమె కోసం...

ప్రపంచంలో ప్రేమనీ ప్రీతీ మించింది మరేముందీ?

## మేడ మెట్లు!

స్విట్జర్‌లాండ్ లోని ఫ్రాయిజ్ అనే నగరంలో ఓ భవనం ఉంది. ఆ భవనాని కున్నన్ని మేడ మెట్లు ప్రపంచంలోని ఏ భవనానికీ లేవు.

వాటి మెట్ల పొడవు 2 వేల 365 మీటర్లు! మెట్ల సంఖ్య అంటారా, 11 వేల 674.

—కొడిమెల

అతను విచిత్ర వద్దకు బయలుదేరాడు.

* * *

అవతల ప్లాట్ ఫారం మీద రైలాగినట్లుంది. శబ్దాలూ... గోలా... కలకలమూ...

తను ఎక్కవలసిన రైలు కాదది. అది ఎంత లేటో?

: ఎక్కవలసిన రైలు - జీవితకాలం లేటు - కవిలా పాదం మెదిలింది మెదడులో.

కవిత్వం ఎంత నిజం! - జీవితంలా! అనుకున్నాడు మనసులో. తను తొందరపడుతున్న కొద్దీ ఆలస్యం చేస్తున్న రైలు మీద కసిగా పెదవి కొరుకున్నాడు. కాలుస్తున్న సిగరెట్‌ని కోపంగా కింద పడేసి జోడుతో నలిపేశాడు.

అవతలి ప్లాట్ ఫారం మీది రైలు వెళ్ళిపోతున్నట్లుంది.. అంతలో...రేఖ వేపుగా ఒక యువకుడు త్వర త్వరగా నడుస్తూ వొచ్చాడు. రేఖ ముఖం చాటు చేసుకోబోయాడు కానీ అప్పటికే అతనడిగేశాడు" భీమవరం వెళ్లడానికిక్కడే కదూ రైలు మారాలి?"

"ఊ..."

"నేను చాలా త్వరగా వెళ్ళాలి. రైలు ఎంత సేపట్లో వొస్తుంది?"

"ఏమో ఎప్పుడొస్తుందో ఎవరు చెప్ప గలరు?" అనేశాడు రేఖ.

"అది కాదు, నేను తొందరగా వెళ్ళాలి. బస్సు మీదయితే ముందుగా చేరగలనా?"

"చూడండి. ఇది భారతదేశం. ఇక్కడ బస్సులయినా రైళ్ళయినా ఏవీ సమయానికి రావు. మరీ ఆగలేకపోతే కాళ్ళకు పని చెప్పి పరుగెత్తిపోడమే పరిష్కారం" అన్నాడతను కొంచెం వెటకారంగా. తన రైలు రాలేదని చిరాకుగా ఉంది రేఖకి.

"పరుగెత్తలేను లెండి. అన్నట్లు — నా పేరు సారంగి. ఇప్పుడు నేనెవరో మీరు గ్రహించేసి ఉంటారు" అంటూ అతను కొంచెం గర్వంగా, ధీమాగా నవ్వాడు.

"నా పేరు రేఖ. క్షమించండి. నాకు గ్రహణశక్తి కొంచెం తక్కువే."

"సారంగి పేరు చెప్పినా నేనెవరో గుర్తించలేదా? సారంగండీ, సారంగి. ఆంధ్రదేశాన్ని కవిత్వంతో బెంబేలెత్తించేస్తున్న బ్రహ్మాండమయిన కవినండీ నేను. సారంగి — నా కలం పేరు."

"ఓహో! కవులా మీరు! మీ జుబ్బా, జులపాల జుత్తూ చూసి భరతనాట్యాచార్యులేమో అనుకున్నాను."

"నా కవిత్వం తరవాత నా ఆహార్యం కూడా అంత అందమైనదీ, ఆకర్షణీయమైనదే. అందుకేగా ఆమె నాకు తన హృదయంతో ప్రేమాభిషేకం చేసేసింది!"

"ఏమి?" అప్రయత్నంగా అడిగాడు రేఖ.

ఫక్కున నవ్వాడు సారంగి. "ఎవరామెకు షార్ట్ కట్ — ఏమి! బలేగా ఉంది మీ ప్రయోగం.

"ఆమె ఊర్వశి. నా ప్రేయసి. మొదటి పత్రికల్లో నా కవితలు చదివి పరవశించిందట. పిమ్మట రేడియోలో నా స్వంత గొంతులో నా కవితా గానం విని వివశురైపోయిందట. ఓ సభలో నన్ను చూసి... మాట్లాడి... యిక నిలువలేక... తన హృదయాన్ని నా పాదాల మీద పారేసుకుని... వలపుతో ముంచెత్తేసి... సారంగీ! ఐ లవ్ యు. మీరు లేక క్షణమయినా జీవించలేనంటూ బేలగా విలపించింది. మనమిద్దరమూ ప్రేమ జంటగా... సాహిత్య స్వర్గంలో ప్రేమ పక్షులమై విహరిద్దాం... నాతో వొచ్చేయ్యండి" అని ప్రాధేయపడింది. ఐతే... అడగగానే అంగీకరించేస్తే అలుసైపోతామని తరవాత చూస్తానవేశాను. అప్పటి కామెను పంపివేశాను. కాని ఆమె ఊరుకుంటేనా? రోజుకో ఉత్తరమూ... పూటకో టెలిఫోనూ. ఇంక నేనూ ప్రశాంతంగా మిగలలేకపోయాను. ఆమె ప్రేమ ఝురిలో మునిగిపోవాలని... ఆత్రంగా బయలుదేరాను. ఇప్పుడు మీరు నా ఆరాటాన్నర్థం చేసుకోగలరని ఆశిస్తాను"

అతని తొందరంతా అతని కంఠంలోనూ, మాటలలోనూ స్పష్టంగా ప్రతిఫలిస్తూంటే — రేఖ నోట వెంట అప్రయత్నంగానే ఒక నిట్టూర్పు వెలువడింది. అంతే కాదు, అతని మెదడులోకి గతమూ జ్ఞాపకంగారాసాగింది. కొన్ని నెలల కిందట — తనూ యిలాగే బయలుదేరాడు విచిత్ర దగ్గరకి. ఇతన్ని కవిత్వం చూసి ఆమె ఎవరో ప్రేమిస్తే — తను చిత్రకారుడని ప్రేమించింది విచిత్ర. ప్రేమ అంత ఘనమైనదే. మనిషిని ఆలోచనా రహితుడిని చేసి ఆరాటపెట్టి పరుగుపెట్టించగలదు. యౌవ

నంలో ప్రేమ మరీ ఉధృతంగా ఉంటుంది — జలపాతంలాగ.

విచిత్ర చాలా సౌందర్యవతి. ఆమె ఎంత అందమయినదంటే — ఆమె చాలా మంది మోడల్స్ కంటె చక్కనిదని ఏ ఆర్టిస్టయినా అంగీకరిస్తారు. నిజానికి తన ఉద్దేశం ఆమెతో ప్రేమగా గడపడం తప్ప ఆమెను మోడల్‌గా తీసుకుని చిత్రాలు గీయాలని ఎంత మాత్రమూ కాదు. కాని, జరిగిందేమిటి?

"ఈ దుస్తులలో నేను బాగులేనూ?" అనేది విచిత్ర ఏ కొత్త చీరో కట్టుకుని.

"అద్భుతంగా ఉన్నావు" అనేవాడు తను. అంతే.

"మరి యీ ఫోజులో నా చిత్రం గీయవేం?" అనేసేదామె.

తను ఆమె బొమ్మ గీసేవాడు.

ఇది — మొదట్లో బాగానే ఉండేది. కానీ, రాను రాను విసుగెత్తేది.

వెన్నెలలో చందమామని చూస్తున్న విచిత్రని..
స్నానం చేస్తున్న విచిత్రని..
నిదురిస్తున్న విచిత్రని..
నవ్వుతున్న విచిత్రని..
ఆలోచనా నిమగ్నురాలయిన విచిత్రని..

ఎన్ని భంగిమలలో ఎన్ని చిత్రాలు గీశాడో లెక్కలేదు.

ఆమెతో ప్రేమ పలుకులు పలకడం... ఆమె ఎంత అందమయినదో అస్తమానూ పొగుడుతూ ఉండడం... లేదా ఆమె చిత్తరువు గీయడం...

అంతకుమించి మరో పని చేయనిచ్చేది కాదు తనని ఆమె. అలాగ... పది పన్నెండు నెలలు. నిజంగా ఎలా గడిపాడో! మాట్లాడితే ఆమెతోనే మాట్లాడాలి. గీస్తే ఆమె చిత్రమే గీయాలి. ఇరవై నాలుగు గంటలూ ఆమెనే ప్రేమించాలి. ఆమెతో తప్ప ఆ యిల్లు దాటి బయటకు వొచ్చేందుకు కూడా లేదు.

ప్రేమ! ప్రేమ!! ప్రేమ!!!

అంతకు మించి ప్రపంచమూ పనీ లేకుండా.. ఎలా గడిపాడో అన్ని నెలలు! తలుచుకుంటే చిత్రంగా ఉంటుంది.

తను మామూలు చిత్రం గీయబోతే — 'వొద్దు రేఖా! ఎందుకూ మిగిలిన చిత్రాలు గీయడం? డబ్బు కోసమయితే నీకు కావలసినంతా నేనిస్తాగా? అని తన మూడ్ చెడగొట్టేసేది.

"పేరు కోసం" అని తనంటే

"చూడు.. డబ్బు.. పేరు.. అవన్నీ తుచ్ఛమయినవీ, అశాశ్వతమైనవీ" అనేది.

"మరి స్వచ్ఛమయినదీ, శాశ్వత మయినదీ ఏమిటి?"

"ఇంకా తెలుసుకోలేదూ? ప్రేమ. ప్రేమే శాశ్వతం. ప్రేమే జీవితం. ప్రేమ కంటే అదృష్టమూ లేదు, వరమూ లేదు" అనేది.

క్రమక్రమంగా ఆమె ప్రవర్తన, అంతకంటే ఆమె మాటలు తనకి చిరాకు కలిగించేవి. ప్రేమ గురించి తన అపోహలన్నీ కరిగిపోయాయి. దినంలోని ఇరవై నాలుగు గంటలూ ఆమెకూ ప్రేమకూ అంకితం చెయ్యడానిక మనసు ఎదురు తిరిగేది. జీవితమంటే ఊరికే తిని కూర్చుంటూ ప్రేమించుకోడం ఎంత మాత్రమూ కాదనిపించడం ప్రారంభించింది.

తన కళ్ళు — ఆమెని మాత్రమే చూడడానికి!

తన నోరు — ఆమెని మాత్రమే అభినందించడానికి!

తన జీవితం... తన కాలం అన్నీ ఆమె కోసమే! అలాగ బతకడం దుర్భరమనిపించసాగింది. తనకి వచ్చే బొమ్మలు గీసుకోకుండా... తన సమయాన్ని తన యిష్టం వొచ్చినట్టు చేసుకునే అధికారం స్వతంత్రమూ లేకుండా... ప్రేమ అనే పంజరంలో బందీగా గడపడానికి తన మనస్సెంత మాత్రమూ రాజీపడలేకపోయిందిక. బంగారపుదయినా పంజరం పంజరమే. ప్రేమయినా బంధం బంధమే — అని అర్థమైపోయింది.మోతాదు మించిపోయిన ప్రేమలో జీవితమే బోరనిపించి —

విచిత్ర నుంచి... ఆమె అతి ప్రేమ నుంచి... స్వేచ్ఛనీ విముక్తినీ కోరుకుంటూ... ఆమెనుంచి తప్పించుకుని దొంగలా పారిపోతున్నాడు తను. తన పరుగు — ఒక స్త్రీ నుంచి! విచిత్రతో అనుభవాలు తనకి చక్కని పాఠం నేర్పాయి.

జీవితానికి ప్రేమ అత్యవసరమే కాని జీవితమంటే ప్రేమ మాత్రమే కాదు. అతి సర్వత్ర వర్జయేత్ అనేది అన్నిటికీ లాగే ప్రేమకీ వర్తించే నిజం. తీపిలాగే వలపూ మితిమీరితే మొహం మొత్తుతుందని అనుభవపూర్వకంగా తెలుసుకుని — విచిత్ర నుంచి సాధ్యమయినంత తొందరగానూ దూరంగానూ పారిపోవాలని తాను ప్రయత్నిస్తూంటే —

కవిగారయిన యీ సారంగి — స్త్రీ కోసమూ, ప్రేమ కోసమూ పరుగెడుతున్నాడు?

"సారంగి గారూ! మీరు ప్రేమ కోసం స్త్రీ దగ్గరకు పరుగెడుతున్నారు. కానీ జరగబోయేదేమిటో నేను చెప్పేదా?

మీ కవిత్వం కోసం మిమ్మల్ని ప్రేమించిన ప్రియురాలు తన పిచ్చి ప్రేమతో మిమ్మల్ని ఉక్కిరిబిక్కిరి చేసేస్తుంది. మీకూపిరాడదు.

ఆమె నిలుచుంటే కవిత్వం చెప్పాలి.

నవ్వితే పద్యం అల్లాలి. ఆమె ఏం చేసినా మీరు కవిత్వం చెప్పాలి. ఆమె సౌందర్యాన్ని స్తుతించాలి. ఆమె ప్రతి కదలికనూ మీరు పదాలతో కవితల్లి గానం చేయాలి. మొదట్లో యిది మీకు బాగానే ఉంటుంది. కాని త్వరలోనే మీ కళ్ళు తెరచుకుంటాయి. వాస్తవం గ్రహింపుకి వొస్తూంటుంది. మీ కవిత్వానికీ, జీవితానికీ ప్రేమా, ప్రియురాలూ మాత్రమే కాక అంతకు మించిన ధ్యేయమూ ప్రయోజనమూ ఉన్నాయని అర్థమవడం మొదలౌతుంది. దీనితో మీరు మీ ప్రియురాలి నుంచీ మిమ్మల్ని శక్తివంతమయిన మాయలా ఆవరించుకున్న ప్రేమ అనే భ్రమ నుంచీ ఎంతటెంతట బయటపడతామా అని అవకాశాల కోసం ఎదురు చూస్తారు.

అవకాశం దొరికిందో —

ఆ ప్రేమ పంజరం నుంచి తుర్రున ఎగిరి పోతారు — స్వేచ్ఛలోకి జీవితంలోకి"అని సారంగికి ఉపదేశించాలనిపించింది రేఖకి.

కానీ—

ఒకరి అనుభవం మరొకరికి పనికిరాక పోవచ్చు. ఎవరి జీవితం వారిదే ఎలాగో ఎవరి అనుభవం వారిదే — అనిపించి...

మౌనందాల్చాడు రేఖ.

అంతలో... ప్లాట్‌ఫారాల మీదకి అటు భీమవరం వెళ్ళే రైలు, ఇటు విజయవాడ వెళ్ళే రైలు వొస్తూంటే—

సారంగీ, రేఖా ఎవరి మానాన వారు పరుగెత్తారు —

మగవాడు ఆత్రంగా పరుగెత్తేది — స్త్రీ కోసం, లేదా... స్త్రీ నుంచి — అనే నిజాన్ని మరోసారి నిరూపిస్తూ.